
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 4 అక్టోబర్ 2024







# భారంగా సాగుబడి

- పెట్టుబడి సాయం అందక రైతులపై అప్పులభారం
- రుణమాఫీతో కొంతమందికే లబ్ధి
- వానలు, ఎండలతో విచిత్ర పరిస్థితులు

**ములుగు**


ఎప్పుడూ లేని విధంగా ఈసారి ఖరీఫ్ సాగు రైతన్నకు పెను భారమైంది. అటు కాంగ్రెస్ సర్కారు రైతుభరోసా ఇవ్వకపోవడం, దీనికి తోడు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో అన్నదాత అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఫలితంగా పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు చేయాల్సి వచ్చింది. గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో ఏటా జూన్‌లో ఠంచన్‌గా పెట్టుబడి సాయం రావడంతో రంది లేకుండా ఎవుసం సాగగా, ఈసారి మాత్రం ములుగు జిల్లాలో సుమారు రూ.80కోట్ల దాకా రైతులపై ఆర్థిక భారం పడింది. అంతేగాక నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు దొరకక బయట మార్కెట్‌లో అధిక ధరలకు కొనాల్సి వచ్చింది. ములుగు జిల్లాలో ఖరీఫ్ సాగుకు భరోసా లేకుండా పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా రైతుభరోసా ఇస్తామని ప్రకటించినప్పటికీ అందించకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పు తెచ్చి సాగు చేయాల్సి వచ్చింది. గత బీఆర్ఎస్ సర్కారు హయంలో జూన్ నెలలో పెట్టుబడి సహాయం అందేది. జిల్లాలో 76వేల నుంచి 80వేల మంది రైతులకు సుమారు రూ.80కోట్ల పెట్టుబడి సాయం అందేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెట్టుబడి సాయం మాత్రం అందలేదు. జిల్లాలో వరి, మిర్చి, పత్తి అధికంగా సాగు అవుతుండగా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కూడా లభించకపోవడంతో పాటు అధిక ధరలకు బయట మార్కెట్‌లో కొనుగోలు చేసి రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఫలితంగా రైతులు - మిగతా3లో

## నిరూపించు.. లేదంటే తప్పుకో..

### కేటీఆర్‌పై మంత్రి సురేఖ వ్యాఖ్యలపై నన్నపునేని

### లేబర్‌కాలనీ జంక్షన్‌లో ధర్నా

**కాశీబుగ్గ, అక్టోబర్ 3 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలను నిరూపించాలని, లేనిపక్షంలో క్షమాపణ చెప్పి రాజకీయాల నుంచి తప్పుకోవాలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ డిమాండ్ చేశారు. గురువారం వరంగల్ లేబర్‌కాలనీ జంక్షన్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ కేటీఆర్‌పై మంత్రి సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆరోపణలు నిరూపిస్తే తాను రాజకీయాలకు శాశ్వతంగా దూరమవుతానన్నారు. వరంగల్ జిల్లా అంటే రాణి రుద్రమదేవి పౌరుషమని, అలాంటి గడ్డ పరువు, ప్రతిష్టను దిగజారుస్తున్నారని అన్నారు. సినీ హీరో నాగార్జున కుటుంబాన్ని అవమానపర్చడం, ఇతర మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఆరోపణలు విరమించుకోకుంటే ఇక ముందు ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్లి రవి, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# పి ఓ వైస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులు అమ్మకాలు చెయ్యాలి.

**పలు ఎరువుల దుకాణం తనిఖీ నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు**

**కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత**





పాలేరు అక్టోబర్ 03 ప్రజా జ్యోతి: కూసుమంచి మండలంలోని కూసుమంచి గ్రామంలో ఎరువుల మరియు పురుగుమందుల దుకాణాలను కుసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి డీలరు పిఓవైస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలను చేయాలని, లైసెన్సు,స్టాక్ బోర్డు, మరియు ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. స్టాక్ బోర్డును రైతులుకి అర్థమయ్యేలా తెలుగులో ప్రదర్శించాలని సూచించారు. ఏ డీలర్ అయినా ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు అందరూ విత్తన చట్టం, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్, ఇన్సెక్టిసైడ్స్ ఆక్ట్ మొదలైన వాటికి లోబడి వ్యాపారం చేయాలని ఎవరైనా నియమాలను అతిక్రమించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత , మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పాల్గొన్నారు. అనంతరం కుసుమంచి రెవెన్యూలో గత రాత్రి గాలులతో కూడిన వర్షానికి దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి , వ్యవసాయ విస్తరణ అధికారి మానస గురవాయిగూడెం రైతులు పాల్గొన్నారు.

# కూసుమంచి గ్లోబల్ రెయిన్ బో స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు వేడుకలు

**ఉట్టి పడిన సంస్కృతీ సంప్రదాయాలు**

**ప్రత్యేక ఆకర్షణగా పది అడుగుల బతుకమ్మ**

**వేడుకలను ప్రారంభించిన ఏవో వాణి ,డాక్టర్లు బప్పుడి కల్పన, సింధు**








పాలేరు అక్టోబర్ 03 ప్రజాజ్యోతి : చిత్తూ చిత్తూల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మా. ఈ వాడలోనా'.! ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మా.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మా.! తంగేడు పువ్వొప్పునే గౌరమ్మా. తంగేడి కాయొప్పుడే గౌరమ్మా'. అంటూ బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ స్కూల్స్ ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నారులు తమచిట్టి చేతులతో తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చారు. బతుకమ్మలతో పాఠశాల కళకళలాడింది. పూలసింగిడిని తలపించింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్ఫుటం చేసింది. వేడుకలను ఖమ్మానికి చెందిన ప్రముఖ వైద్యులు బప్పుడి కల్పన(గైనకాలజిస్ట్), సింధూ(డెండిస్ట్), మండల వ్యవసాయ అధికారిణి ఆర్ వాణి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరు దేవుళ్లను పూలతో పూజించడం మనం చూస్తాం.. మన తెలంగాణలో మాత్రం పూలనే బతుకమ్మగా పూజించడం మన సంస్కృతిలో ఉన్న విశిష్ట సంప్రదాయమన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం కోసం గ్లోబల్ రెయిన్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించి పూజించడమే బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా.. ప్రకృతిని ఆరా ధించే ఏకైక జాతి తెలంగాణ వాసులే అన్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆటపాటలతో కోలాటాలు, నృత్యాలు చేసి హెూరెత్తించారు. పది అడుగుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నృత్యాలు చేసి సంబురంగా ఆడి పాడారు. ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడి సందడి చేసి అనంతరం ఊరిచెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సౌజన్య, ఇన్ చార్జిలు జహ్నవి, పాపారావు, అకడమిక్ ఇన్ చార్జి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టుగా ధర్మతండా గ్రామం.



పాలేరు అక్టోబర్ 3 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలట్ ప్రాజెక్ట్ గ్రామంగా కూసుమంచి మండలంలోని ధర్మతండా గ్రామం ఎంపికైంది. గురువారం రెండు బృందాలు డిఆర్ఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో గ్రామంలో కుటుంబాల సర్వే నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ సురేంద్ర మోహన్ ఫ్యామిలీ సర్వే సరళిని పరిశీలించి తగిన సూచనలు ,సలహాలు ఇచ్చారు. కుటుంబాలను గుర్తించే సమయంలో ఆ కుటుంబానికి మహిళ యజమానిగా కుటుబం మొత్తాన్ని ఒక గ్రూప్ గా చేసి ఒక కార్డును , ఆ కుటుబంలో పెళ్ళీలు అయ్యి పిల్లలు ఉంటే మరో కార్డ్ లో సఫరేట్ ఫ్యామిలీగా ఎంటర్ చేసి మరో డిజిటల్ కార్డు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్డు ద్వారా సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వాలకు సులువు అవుతుంది అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను గుర్తించే క్రమంలో జాగ్రత్త పాటించాలని ,కుటుంబ సభ్యుల వివరాలు వారు తెలిపిన విధంగానే నమోదు చేయాలని సూచించారు. ప్రతి రోజూ ఉదయం కుటుంబ సర్వే నిర్వహించేలా ప్లాన్ తయారు చేసుకో లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి , ఎంపీఓ రామచంద్ర రావు , డీటీ కరుణ శ్రీ , ఆర్ఐ లు రాము ,వసంత , పంచాయితీ కార్యదర్శులు జ్యోతి , ఉపేందర్, తిరుపతి,ప్రసాద్ పాల్గొన్నారు.

# అష్ణగుర్తి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



వైరా అక్టోబర్ 03 ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో గురువారం అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి తొమ్మిది రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, గురువారం నుంచి 13వ తేదీ వరకు ప్రతి రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, పూజలు ఉంటాయని అమ్మవారిని ఆదిలక్ష్మి , ధైర్యలక్ష్మి, సంతానలక్ష్మి ,గజలక్ష్మి, విజయలక్ష్మి ,సరస్వతి, దుర్గాదేవి, ధనలక్ష్మి, లక్ష్మీదేవి అలంకారాలలో అమ్మవారి దర్శనం ఇస్తారు.దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహాని గుత్తా ప్రసాద్ -శ్రీదేవి వారి కుమారుడు కోడలు సాంబశివరావు - రిషిత, మనవరాలు రితీ షా అక్కినేని దాతల సహాయంతో నెలకొల్పడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ కుంభకోణంపై సిబిసిఐడి విచారణ జరిపించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు. ప్రసాద్**



ఖమ్మం అక్టోబర్ 03 ప్రజా జ్యోతి : సిఎంఆర్ రైస్ కుంబకోణంపై సిబిసిఐడి విచారణ నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గురు వారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో సిఎం ఆర్ రైస్ విషయంలో అధికారులు రైస్ మిల్లర్లు కుమ్మక్కై రూ. 400 కోట్ల ప్రజా ధనాన్ని మింగేశారని ఆయన ఆరోపించారు. లేవి విషయంలో ప్రతి ఏడాది వందల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తీసుకుని -ఎగవేతకు పాల్పడుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. అధికారులు, మిల్లర్లు కుమ్మక్కవుతున్న ప్రభుత్వం ఉదాసీన వైఖరిని అవలంభిస్తుందని ప్రసాద్ తెలిపారు. సామాన్యుల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించే -అధికార యంత్రాంగం మిల్లర్ల విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తుందని ప్రశ్నించారు. కొందరు మిల్లర్లు సంపన్నుల -విషయంలో ప్రభుత్వం సాగిల పడుతుందని వారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసిన పట్టించుకునే స్థితిలో లేదని ఆయనఆరోపించారు. లేవి బియ్యం విషయంలో మిల్లర్లకు సానుకూలంగా పెద్ద మొత్తం ప్రజల సొమ్మును చెల్లిస్తున్నారని దీని వెనుక పెద్దకుంభకోణం దాగి ఉందని దశాబ్ద కాలంగా సాగుతున్న ఈ కుంభ కోణానికి సంబంధించి సిబిసిఐడి చేత విచారణ జరిపించాలనిఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు తగు రీతిలో స్పందించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. అవినీతికి పాల్పడిన రైసు మిల్లుల ఎదుట కూడా ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేని పరిశీలించిన ఆర్డీవో



మధిర అక్టోబర్ 3 ప్రజా జ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేసేందుకు కుటుంబ సర్వే నిర్వహణకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డును ఎంపిక చేశారు. ఈ వార్డులో మొత్తం 170 కుటుంబాలు ఉన్నాయి. గురువారం ఆ వార్డులో తహసిల్దార్ రాంబాబు ఆధ్వర్యంలో అధికారుల టీం సర్వే చేశారు. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం ఆర్డీవో గణేష్ పరిశీలించారు.

## అభినవ్ హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### ఆటపాటలతో అలరించిన విద్యార్థులు ఉపాధ్యాయులు

### మార్మోగిన బతుకమ్మ పాటలు

ఖమ్మం అక్టోబర్ 3 ప్రజా జ్యోతి: తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.అన్ని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించగా ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్ అభినవ్ హై స్కూల్ లో పాఠశాల కరస్పాండెంట్ అరుణ రమణ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు బతుకమ్మను పేర్చి ఉపాధ్యాయులతో పూజలు నిర్వహించారు.ఒకవైపు పూలసింగిడి మరోవైపు రంగు రంగుల వస్త్రాలంకరణతో కోలాటాలతో బతుకమ్మ పాటలకు నృత్యాలు విద్యార్థులలో సందడి వాతావరణం ఏర్పడింది.పాఠశాల కరస్పాండెంట్ అరుణ మాట్లాడుతూ.. ఆడబిడ్డలంతా ఘనంగా జరుపుకునే వేడుక బతుకమ్మ అని అన్నారు.ఒక్క మాటలో చెప్పాలంటే ప్రపంచంలో మరెక్కడ కనిపించని తెలంగాణకు మాత్రమే సొంతమైన వినూత్నమైన అరుదైన పూల వేడుక ఇది అని అన్నారు.బతుకమ్మ అంటే బతుకుదెరువును మెరుగుపరిచే అమ్మ అని అర్థమని,తొమ్మిది రోజులు తెలంగాణలో జాతరల సాగి చివరగా సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ పండుగ ఆడబిడ్డలకు ప్రత్యేకమని అన్నారు.ఈ



కార్యక్రమాన్ని తమ పాఠశాలలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. చదువుతోనే కాదు ఆటపాటలతో విద్యార్థులలో మానసిక ఉల్లాసం కలిగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు,మహిళా ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు లకునిత్యావసర వస్తువుల ను పంపిణీ చేసిన ఆర్జేసి కృష్ణ










ఖమ్మం అక్టోబర్ 03 ప్రజా జ్యోతి: ఇటీవల సంభవించిన వరదల కారణం గా సర్వస్వం కోల్పోయిన మున్నూరు కాపు కులస్తుల కు తన ఆధ్వర్యం లో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ సమకూర్చి న నిత్యావసర వస్తువులను మున్నూరు కాపు సంఘం ప్రముఖులు గుండాల కృష్ణ గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు.సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని సామాజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా ఎదురయ్యే అసమాన తలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు.కులబాంధవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటాననిలి చెప్పారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మెంతుల శ్రీశైలం, కార్పొరేటర్లు తోట గోవిందమ్మరామారావు, మాటేటి అరుణ నాగేశ్వర రావు,బి ఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య, కనకం జనార్ధన్, బి ఆర్ ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటే టి కిరణ్, యర్రా అప్పారావు,బిజెపి నాయకులు జంగిలి రమణ పాల్గొన్నారు.

# ఆరంభమైన అమ్మవారి పండుగ





## దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఆరంభమయ్యాయి.

## దుర్గమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.

ఖమ్మం అక్టోబర్ 03 ప్రజా జ్యోతి : ఖమ్మం నగరంలో పలుకూడల్లలో ఉత్సవ మండపాలను ఏర్పాటు చేసి అమ్మవారి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గాంధీ చౌక్ లోని ఉమెన్స్ కాలేజీ సమీపంలో మెగా డైమండ్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు . ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు , 3 టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్‌లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గమ్మ తల్లిని దర్శించుకుంటే జీవితం తరిస్తుందని అమ్మవారి భక్తుల నమ్మకమని తిలక్ తెలిపారు. అమ్మవారి పూజలో భక్తకోటి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు ఆయా రోజుల్లో ప్రత్యేక అలంకరణలతో దర్శనమిస్తారని పవన్ శర్మ అయ్యగారు తెలిపారు. బాల త్రిపుర సుందరి దేవి, గాయత్రీ దేవి, అన్నపూర్ణాదేవి, లలిత త్రిపుర సుందర దేవి, మహా చండీ దేవి, మహాలక్ష్మి దేవి, సరస్వతి దేవి, దుర్గాదేవి , మహిషాసుర మర్ధినీ దేవి, రాజరాజేశ్వరి దేవి రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారని పవన్ శర్మ అయ్యగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెపు నాగరాజు ,పిల్లుట్ల వెంకన్న , కన్నన్ సర్వం శీతాళం సత్యసాయి నాయుడు , కుమ్మరి కుంట్ల వంశీ , శ్రీ సీతారాములు , వెచ్చా కృష్ణ , కురివెళ్ల వేణుగోపాల్ , బానోతు రవి , మారోజు నాగచారి , గరిడేపల్లి రాజేష్ , వంగవీటి శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు .

## భరత్ విద్యాసంస్థలలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు



మధిర అక్టోబర్ 03 ప్రజా జ్యోతి: ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని భరత్ విద్యా సంస్థలలో గురువారం విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకటరెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి తీరక పూలతో బతుకమ్మలను పేర్చి,బతుకమ్మ పాటలతో,కోలాట నృత్యాలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,డీన్ రవీందర్ రెడ్డి,స్రవంతి,నాగరాజు ,అజీమ్,పాషా,భవాని,విష్ణు,ప్రసాద్,నీలిమా,గోపాల కృష్ణ,రాజేశ్వరి,పద్మ,శిల్ప,లావణ్య,దనూష,స్వాతి,ప్రశాంతి,రమ్య,పూజిత,జ్యోతి,రాజ్యలక్ష్మి,రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవ వేడుకలు




పాలేరు అక్టోబర్ 03 ప్రజా జ్యోతి: దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఆరంభమయ్యాయి. దుర్గమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కూసుమంచి గ్రామం లోపలుకూడల్లలో ఉత్సవ మండపాలను ఏర్పాటు చేసి అమ్మవారి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గిరకబాయి సెంటర్ గౌడు సంఘం సమీపంలో దేవి శివరాత్రుల ఉత్సవ కమిటీ రెండవ వార్షికోత్సవం గౌడ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు మంద నాగులు విజయమ్మ వారి కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గమ్మ తల్లిని దర్శించుకుంటే జీవితం తరిస్తుందని అమ్మవారి భక్తుల నమ్మకమని విగ్రహ దాత మంద జానకిరామ్ తెలిపారు. అమ్మవారి పూజలో భక్తకోటి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు ఆయా రోజుల్లో ప్రత్యేక అలంకరణలతో దర్శనమిస్తారని ప్రదీప్ అయ్యగారు తెలిపారు. బాల త్రిపుర సుందరి దేవి, గాయత్రీ దేవి, అన్నపూర్ణాదేవి, లలిత త్రిపుర సుందర దేవి, మహా చండీ దేవి, మహాలక్ష్మి దేవి, సరస్వతి దేవి, దుర్గాదేవి , మహిషాసుర మర్ధినీ దేవి, రాజరాజేశ్వరి దేవి రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారని ఒక ప్రదీప్ ప్రదీప్ అయ్యగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత మంద జానకిరామ్ ప్రసన్న గౌడ్ దంపతులు, చీరల దాత మంద నాగేశ్వరరావు సుజాత , స్టేజి దాత బోడపట్ల శీను, స్టేజి క్లాత్ దాత డెకరేషన్ దాత మోహన్, డీజే దాత భారీ వీరభద్ర, మంద నరసింహారావు గౌడ్, పులిహోర దాత అరోపల్లి శీను, మంద వీరబాబు బ్రదర్స్ లేటింగ్ ధాత రాంబాబు, కుంకుమ పూజ ధాత మంద విష్ణు పద్మ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## గాలివానలకు నేలకొరిగిన వరి పొలాలు.







### సుమారు 100 ఎకరాల్లో వరి నష్టం.

పాలేరు అక్టోబర్ 0 3 ప్రజా జ్యోతి : కూసుమంచి మండలంలో బుధవారం సాయంత్రం వచ్చిన గాలివానకు మండలంలోని పాలేరు, గైగోళ్ళ పల్లి, గురువాయి గూడెం గ్రామాల్లో సుమారు 100 ఎకరాల్లో వరి పంట నేలకొరిగింది.. గత నెలలో కురిసిన వర్షాలకు భారీగా నష్టపోయిన రైతులకు ఈ సారి వానకు భారీ గాలికి తోడై రైతులకు మరింత నష్టాన్ని మిగిల్చింది. పొట్ట దశలో ఉండడంతో వడ్లు నేలపాలు అయ్యాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. గురువాయి గూడెం గ్రామానికి చెందిన రైతులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి ,రమాదేవి కి చెందిన 20 ఎకరాలు , బొల్లంపల్లి వీరారెడ్డి , బొల్లంపల్లి వెంకట్ రెడ్డి చెందిన 20 ,30 ఎకరాల్లో వరి పొలాలు నెలవాలిపోయాయి. నేలకొరిగిన వరి పొలాలను డివిజన్ సహా వ్యవసాయ అధికారి సరిత ,మండల వ్యసాయాధికారి వాణి పరిశీలించారు. వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికే వేలకు వేలు పెట్టుబడి పెట్టీ ఉండడంతో అప్పులపాలయమని వాపోతున్నారు.

## డిజిటల్ కార్డు సర్వేను సక్రమంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి :** డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం గణపురం మండలం బుర్రకాయలగూడెంలో జరుగు తున్న డిజిటల్ కార్డు సర్వే ప్రక్రి యను గురువారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు, గణపురం మండలంలోని బుర్రకాయలగూడెం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో జరుగుతున్న సర్వే ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారిగా ఆర్డిఓ మంగిలాల్ ను నియమించామని తెలిపారు. మున్సిపల్, బుర్రకాయలగూడెం లలో జరుగుతున్న సర్వే ప్రక్రియ కు రెండు టీములు ఏర్పాటు చేశామని, ప్రతి టీముకు ముగ్గురు సిబ్బందిని నియమించి నట్లు తెలిపారు. అవసరం మేరకు సర్వేకు అదనపు టీములు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ పద్ధతిన అమలు చేయనున్న కుటుంబానికి డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియలో కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబం వివరాలు డిజిటల్ కార్డు సర్వేలో తప్పకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సర్వేకు కావలసిన నోడల్ అధికారి బృందాల పనితీరును పర్యవేక్షణ చేయాలని అన్నారు. కుటుంబ గుర్తింపు కోసమే ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా కుటుంబంలో ఎంత మంది ఉన్నారు, వారి సమగ్ర వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఒక రాష్ట్రం ఒక కార్డు ద్వారా ప్రతి కుటుంబానికి రాష్ట్రంలో ఒక గుర్తింపు ఉంటుందని తెలిపారు. కుటుంబంలోని ఎక్కువ వయసు కలిగిన మహిళలు కుటుంబ పెద్దగా ఉంటారని అన్నారు. దీంతో పాటు ఇతర కుటుంబ సభ్యులకు కూడా గుర్తింపు సంఖ్య ఉంటుందని తెలిపారు. కుటుంబ వివరాలతో పాటు కొత్తగా కుటుంబంలోకి వచ్చిన వారు, జన్మించిన పిల్లల వివరాలను పొందుపరచడంతో పాటు చనిపోయిన, వివాహం చేసుకొని వెళ్లిన వారి వివరాలను తొలగించాలని అన్నారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ పరిధిలోని కుటుంబాల సంఖ్య ఆధారంగా ఫోటోలు తీయాలని అన్నారు. సర్వే బృందాలు కుటుంబాలు సర్వే పూర్తి చేయుటకు ప్రణాళికలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఐదు రోజుల్లో కుటుంబ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.

## బుడగ జంగాల కాలనీకి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్

**హుజురాబాద్:** మాట ఇవ్వడమే కాదు దాన్ని నిలబెట్టుకున్నప్పుడే నిజమైన లీడర్ అవుతాడని దానికి తగ్గట్టుగా పని చేసిన పెట్టిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ గతంలో వర్షాలు కురిసినప్పుడు వరద ప్రవాహం అంతా హుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్ లోని బేడ బుడగ జంగాల కాలనీ లోని గృహాలకు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## భారంగా సాగుబడి

-మొదటిపేజీ తరువాయి

తీవ్ర ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోంది. అంతేగాక రైతు రుణమాఫీదీ అదే పరిస్థితి. అర్హులైన రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం జిల్లాలో రెండు విడుతల్లో కేవలం 23,857మందికి రూ.194కోట్ల 57వేలను మాత్రమే మాఫీ చేయగా ఇంకా వేలాది మంది ఎదురుచూస్తూనే ఉన్నారు. అటు రైతుభరోసా రాక.. రుణమాఫీ వర్తించక దరఖాస్తులు పట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరిగి వేసారుతున్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

### పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట :** అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించాలి జిల్లాలో దుర్గామాత మండపాలు ఏర్పాటు చేసే ఆర్గనైజర్ లకు, మండపాల నిర్వాహకులకు, కార్యవర్గ సభ్యులకు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, పాటించవలసిన నియమ నిబంధనల గురించి తగు సూచనలు చేశారు.జిల్లాలో మొత్తం దుర్గామాత విగ్రహాలు 664, ఏర్పాటు చేయడం జరిగింది. దుర్గామాత ప్రతిష్టచాలనుకునే వారు సంభందింత పియస్ నుండి అనుమతి తీసుకోవాలి. ఎలక్ట్రిసిటి డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకుని కరెంటు వాడాలి దుర్గామాత మండపం రోడ్డు ప్రక్కన గాని ఖాళీ స్థలంలో గాని నిర్మించాలి. విగ్రహం యొక్క స్టేజి కింద ఎలాంటి వస్తువులు ఉంచరాదు మండపాల వద్ద తగినంత సంఖ్యలో స్థానిక సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను నియమించి వాడు భక్తులను

# గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం..

### ముఖ్య అతిధులుగా హాజరైన మంత్రులు తుమ్మల, పొన్నం, సీతక్క, కొండ సురేఖ..



**సిద్దిపేట :** గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ ముఖ్య అతిధులుగా హాజరైయారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ మహమ్మద్ సర్దార్ ఖాన్ డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకారం అనంతరం నూతన కార్య వర్గాన్ని మంత్రులు అభినందించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ గజ్వేల్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గానికి శుభాకాంక్షలు. రైతాంగానికి సంబంధించి తెలంగాణలోనే కాదు దేశ వ్యాప్తంగా వ్యవసాయంలో ఎలాంటి మంచి నిర్ణయం తీసుకోవాలన్న కాంగ్రెస్ ప్రభుత్వమే. మీకు ఏ సమస్య వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. వరి ఉత్పత్తి అయి మార్కెట్ కి ధాన్యం వస్తుంది రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నాము. రైతులను సమన్వయం చేసుకొని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా వారి ఉత్పత్తులు నష్టపోకుండా మరింత కష్టపడాలి. నా రాజకీయ జీవితం మార్క్ ఫెడ్ చైర్మన్ గా మొదలైంది. రైతులకు సేవ చేశానని అన్నారు. తరువాత ఎంపి అయి తెలంగాణ సాధన కోసం పోరాడినా. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసింది. 47 వేల కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది. రాచరికపు పరిపాలన ను ప్రజలు ఇంటికి పంపించారు. మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ శాసన సభ్యుడు ఇంత వరకు గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించలేదు. కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచకుండ ఇబ్బందులు పెడుతున్నారు. శాసన సభ లో ప్రతిపక్ష నాయకుడిగా నిర్మాణాత్మక సలహాలు ఇస్తరనుకున్నాం. కనీసం సమావేశాలకు అటెండ్ కావడం లేదని అన్నారు.

వరదల్లో మంత్రులు, అధికారులు పర్యటించారు కేంద్ర మంత్రులు వస్తే ఇక్కడి నష్టపరిహాన్ని చూపించాం. 10 వేల కోట్ల నష్టం జరిగిందని నివేదికలు ఇస్తే 400 కోట్లు ఇచ్చారు. తెలంగాణ కు ఇంత అన్యాయం జరుగుతుంటే బీజేపీ నాయకులు స్పందించడం లేదు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బీజేపీ కుమ్మక్కైనా సున్నా సీట్లు ఇచ్చారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వాళ్ళని ఇంటికి పంపించాలి ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాన్ని కులగోడతాం అని ప్రకటిస్తుంటే శాసన సభ్యులు వచ్చి చేరుతున్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలగొట్టి దమ్ముందా అని అన్నారు.

గత 10 సంవత్సరాల్లో రైతులకు ఉపయోగపడే ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు సాంకేతిక పరమైన వస్తువులు ఇవ్వలేదు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి విజ్ఞప్తి చేస్తున్నా రైతులకు ఉపయోగపడే వస్తువులు, పరికరాలు, పనిముట్లు ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు.